క్లుప్తంగా

బస్‌షెల్టర్ ప్రారంభం



షెల్టర్‌ను ప్రారంభిస్తున్న జీఎం శాలేంరాజు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం 3 ఇంక్‌లైన్‌లోని మాత శిశు ఆస్పత్రి ఎదురుగా సింగరేణి సౌజన్యంతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను శనివారం కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.శాలేంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా షెల్టర్ పనులు త్వరిత గతిన పూర్తిచేయించిన ఏరియా సివిల్ జీఎం రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం కోటిరెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లీఖార్జున రావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి గౌస్, అధికారుల సంఘం ప్రతినిధి కే. శేషశ్రీ, ఏజీఎం రామకృష్ణ, డీజీఎం బి.శివకేశవరావు, యోహాన్, వెంకటేశ్వరరావు, అచ్యుత రామయ్య, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓకు పదోన్నతి



లావణ్యను సన్మానిస్తున్న దృశ్యం

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల ఏఈఓగా విధులు నిర్వర్తిస్తున్న సిలివేరి లావణ్య ఏఓగా పదోన్నతి పొందారు. ఈ మేరకు లావణ్య చర్ల ఏఓగా వెళ్తున్న ఆమెను శనివారం కాకర్ల క్లస్టర్ కార్యాలయంలో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం, ఏఓ దీపక్ ఆనంద్, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఎదళ్ల పల్లి వీరభద్రం, పొన్నెకంటి సతీష్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు, నాయకులు అల్లాడి లింగారావు, ఏఈఓలు సరిత, విజయభాను, గోపికృష్ణ, పంచాయతీ కార్యదర్శి నానిబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

పాల్వంచరూరల్: సరైన పత్రాలులేకుండా వాహనాలను నడుపుతున్న ఆరుగురు ద్విచక్ర వాహనదారులపై పోలీసులు శనివారం కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రంగాపురం, పునుకుల ప్రధాన రహదారిపై రూరల్ ఏఎస్సై సుధాకర్ వాహనాల తనిఖీలు నిర్వహించగా ఆరుగురు వ్యక్తులు బైకులకు సంబంధించి పత్రాలు లేకుండా నడుపుతున్నందున పట్టుకుని కేసు నమోదుచేసినట్లు ఏఎస్సై తెలిపారు.

అధికారుల హామీతో దీక్ష విరమణ

జూలూరుపాడు: చెరువులు, కుంటలు కబ్జా నుంచి కాపాడాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఎస్పీ, ప్రజా సంఘాల నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఇరిగేషన్ అధికారుల హామీతో శనివారం విరమించారు. ఖమ్మం ఇరిగేషన్‌శాఖ ఈఈ బాబురావు, జూలూరుపాడు, ఏన్కూర్ మండలాల డీఈ కిషోర్‌లు దీక్షా శిబిరాన్ని సందర్శించి, నాయకులతో మాట్లాడారు. ప్రస్తుతం చెరువులు, కుంటల్లో నీరు ఉండటం వల్ల ఎలాంటి సర్వే చేపట్టే అవకాశం లేదని, వేసవిలో సర్వే చేపట్టి సరిహద్దులు నిర్ణయిస్తామని ఈఈ బాబురావు తెలపగా దీక్ష విరమించారు. అనంతరం ఈఈకి వినతిపత్రం అందజేశారు. నాయకులు తంబర్ల నరసింహారావు, బానోత్ దుర్గా ప్రసాద్, బడుగు రామస్వామి, జేపీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు రాజు ఉన్నారు.

13న 'చలో హైదరాబాద్'

ఇల్లెందు: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 13న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని టీయూసీఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి యాకుబ్‌షావలీ అన్నారు. శనివారం ఇల్లెందులో యూనియన్ నాయకులు పాయం వెంకన్న, భూక్యాలక్ష్మణ్‌ల అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనం విడుదల చేయాలని కోరారు. మల్లెల వెంకటేశ్వర్లు, వెంకన్న, గోపీ, కౌసల్య, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలు

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా శనివారం ఈకే విద్యాలయంలో శ్రీ మద్భగవద్గీతా కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు సీనియర్ విభాగంలో చిరాగ్ త్రిపాఠి ప్రథమ బహుమతి, తేజోమయ శ్రీనిజ హాసిని ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, సీఆర్‌ఓ కాత్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవి.సురేష్, శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములపై కన్ను..?

- రైతులను మౌఖికంగా హెచ్చరించిన అధికారులు
- సమీకృత గురుకుల స్థల అన్వేషణలో అత్యుత్సాహం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



రైతులు సాగు చేసుకుంటున్న భూమి

ఇల్లెందురూరల్: అటవీ, రెవెన్యూ భూములకు సరిహద్దులు సక్రమంగా లేని కారణంగా మండలంలో పూర్వీకుల నుంచి సంక్రమించిన వందల ఎకరాల భూములకు గత ప్రభుత్వ హయాంలో పట్టాలు మంజూరు కాలేదు. ఇలా హక్కు లేకున్నా ప్రభుత్వ నుంచి సహకారం అందకున్నా కొద్దిపాటి భూమిని సాగు చేసుకుంటూ రైతులు జీవనం సాగిస్తున్నారు. అలాంటి పేదల భూములు నేడు అవసరాల పేరుతో అధికారులే లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు అధికారుల మౌఖిక హెచ్చరికలు రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి.

40 ఎకరాల సేకరణే లక్ష్యంగా..

మండలంలో పూర్వపు సుదిమళ్ల పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 618 పరిధిలో ఉన్న భూమిలో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో 15 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం సమీకృత గురుకులాల వ్యవస్థను తెర మీదకు తేవడంతో సుమారుగా 25 ఎకరాల విస్తీర్ణంలో స్థలం కోసం పలు సర్వే నంబర్లను అధికారులు పరిశీలించారు. కానీ ఎక్కడ అడుగు పెట్టినా పెద్దల అడుగులు కనిపించడంతో వెనుకడుగు వేసిన అధికారులు చివరకు పేదలు సాగు చేసుకుంటున్న భూములపై కన్నేశారు. ఉన్నతాధికారుల మెప్పు కోసం ముందస్తుగానే సర్వే నంబర్ భూవిస్తీర్ణం వివరాలతో నివేదికను పంపిన అధికారులు ఆ తరువాత నిదానంగా రైతులను హెచ్చరించడం ప్రారంభించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే 15 మంది రైతులను పిలిచి సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రైతులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ మౌఖికంగా ఆదేశించారు. ఈ పరిణామంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారు.

అనువుగాని చోట ఎలా..

గురుకులం ఏర్పాటుకు 40 ఎకరాలను అధికారులు ఎంపిక చేసినట్లు రైతులను మౌఖికంగా హెచ్చరించిన ఘటనతో తేటతెల్లమైంది. ఈ స్థలం గురుకులం ఏర్పాటుకు అనువుగా ఉంటుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థలం భూగర్భంలో వందేళ్లపాటు బొగ్గు తవ్వకాలు జరిగాయి. ఒకవైపు జేకే ఉపరితల గని మరోవైపు మున్సిపాలిటీ డంప్‌షెడ్డు, మరోవైపు సీఎస్పీబీస్తీకి చెందిన వైకుంఠ ధామం ఉన్నాయి. ఇంతేకాకుండా ఏటా వర్షాకాలంలో పెద్దమొత్తంలో వరద ఈప్రాంతాన్ని ముంచేస్తుంది. ఇలా వచ్చిన వరదనీటితోనే అక్కడి రైతులు ఇన్నాళ్లు పంటలు పండించుకుంటున్న విషయం అధికారులకు తెలియంది కాదు. ఇలాంటి స్థలంలో సమీకృత గురుకులం భవనాల నిర్మాణం ఆమోదయోగ్యమేనా అన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

ఆక్రమణలో వందల ఎకరాలు

లీజు గడువు ముగియడంతో వందల ఎకరాల భూమిని సింగరేణి సంస్థ రెవెన్యూశాఖకు అప్పగించగా అప్పటికే ఉన్న నిర్మాణాలను మినహాయిస్తే మిగిలిన ఖాళీ స్థలాలపై రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఈ కారణంగా చాలా చోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. ఇంతేకాకుండా జేకే కాలనీలో క్వార్టర్లను తొలగించి అప్పగించిన సుమారు 20 ఎకరాల స్థలంపై ఆలోచన లేకుండా మధ్యలో పలు నిర్మాణాలు ప్రారంభించి నిరుపయోగంగా మార్చారన్న విమర్శలు లేకపోలేదు. ఇంతేకాకుండా సర్వే నంబర్ 608 పరిధిలో పదుల ఎకరాలు ఆక్రమణలతో అన్యాక్రాంతమవుతున్నా ఆక్రమణలో పెద్దలు ఉన్నారన్న భయంతో అధికారులు అటు తిరిగి కూడా చేడటం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇంతేకాకుండా తిలక్‌నగర్ పంచాయతీ పరిధిలో అటవీ, రెవెన్యూ సరిహద్దులు తేల్చక వందల ఎకరాలు ఏళ్ల తరబడి వివాదంలోనే మూలుగుతున్నాయి. ఇంతేకాకుండా పట్టణం నడిబొడ్డున గోవింద్‌సెంటర్‌లో 20 ఎకరాల రెవెన్యూ స్థలంలో 12 ఎకరాలు అటవీశాఖకు అప్పగించి అధికారులు పట్టణం భవిష్యత్‌ను అంధకారం చేశారన్న ఆరోపణలను మూటగట్టుకుంది. ఆయా భూములపై దృష్టిసారించడంలో వెనుకడుగు వేస్తున్న రెవిన్యూ అధికారులు పేదల సాగు భూముల స్వాధీనం కోసం జెట్ స్పీడ్‌తో పరుగులు తీయడంలో విమర్శలకు తావిస్తోంది.

పూర్వీకుల నుంచి సాగుచేస్తున్నాం



మా పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమి అది. ఏటా పలు రకాల పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. గురుకులం కోసం స్థలం అవసరం ఉంది. మీ భూములను స్వాధీనం చేసుకుంటామని అధికారులు భయపెడుతున్నారు.

– కాసాని లక్ష్మి, స్టేషన్‌బస్తీ, ఇల్లెందు మండలం

నోటీసులు ఇవ్వకుండానే హెచ్చరికలు



తాము సాగు చేసుకుంటున్న భూములకు అధికారికంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే అధికారులు ఆందోళనకు గురిచేస్తున్నారు. భూమి మీకు ఎలా వచ్చిందో వివరాలు తీసుకురావాలని మౌఖికంగా ఆదేశిస్తున్నారు.

– ఎర్రం రమేష్, సీఎస్పీబస్తీ

రద్దీకి తగ్గట్టుగా బస్సులు పెంచండి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లెందు: ఇల్లెందు బస్ స్టేషన్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికుల రద్దీకి తగ్గట్టు బస్సుల సంఖ్య పెంచాలని మాస్‌లైన్ జిల్లా నాయకులు, పట్టణ కార్యదర్శి యాకుబ్‌షావలీలు డిమాండ్ చేశారు. శనివారం ఇల్లెందు బస్‌డిపో ఎదుట మాస్‌లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎం సంజీవరాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బస్సులు రద్దు చేయటం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. గంటల తరబడి వేచి ఉన్నా బస్సులు లభించక ప్రయాణం కఠినతరంగా మారిందన్నారు. ఇల్లెందు చుట్టూ ప్రక్కల గ్రామాలకు బీటీ రోడ్లు ఉన్నా బస్సులు నడిపించటం లేదని, ఆ గ్రామాలకు సర్వీస్‌లు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర బిచ్చా, బుర్ర రాఘవులు, పాయం వెంకన్న, సావిత్రి, ముత్తక్క, ధర్మన్న, శంకర్, శాంతారావు, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

పాల్వంచరూరల్: సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు బాదవత్ శ్రీనునాయక్ పిలుపునిచ్చారు. స్థానిక పాత ఆర్డీఓ కార్యాలయం జరిగిన సమావేశంలో ప్రచారపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన గౌరవాధ్యక్షుడు బాబునాయక్, మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, జర్పుల మోహన్, బాదావత్ నాగేశ్వర రావు, భూక్యా కృష్ణ, అజ్మీర రాజేష్, జర్పుల విక్రమ్, పాషాలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి



మాట్లాడుతున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న నిర్వహించనున్న చలో అసెంబ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీయూసీఐ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు సూర్యం, యాకూబ్ షావలి, తోకల రమేష్, జి.రామయ్య, ఆర్ మధుసూదన్ రెడ్డి, పెద్దబోయిన సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

పాల్వంచ: పట్టణంలోని కేటీపీఎస్ కాలనీలో గల శ్రీ రుక్మిణి రాధాకృష్ణ ఆలయంలో శనివారం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ, భజనలు నిర్వహించారు. నిర్వాహకులు బీవీఆర్, చెరుకు అశోక్, అయోధ్య, శ్రీనివాస్, ధర్మరాజుల సతీష్, అశోక్, వెంకట రెడ్డి, సుమంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పాల్వంచ/సుజాతనగర్: పాల్వంచ, సుజాతనగర్ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ పర్యటించి ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ శనివారం పరామర్శించారు. నాయకులు మసూద్, మంజూర్ అలీ, కేసరి రవీందర్, భాస్కర్, సయ్యద్ యాకూబ్ అలి, మురళీ, సయ్యద్ సమీ, అప్పల నాయుడు, దుర్గా ప్రసాద్, నాగరాజు, సురేష్ నాయక్, మురళీకృష్ణ, మౌలాలీ ఉన్నారు.

కళాజాతా

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శనివారం కళాజాత నిర్వహించారు. కళాకారులు బొమ్మెర ముత్యం, పమ్మి రవి, పాగి వెంకన్న, వెంకట్, నీల ఉన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర కల్యాణ మహోత్సవం



కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధి 35వ వార్డులోని శ్రీ పాండురంగభజన మందిరంలో సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా శనివారం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్ల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పల్లకిసేవ, పంచామృతాభిషేకం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ సులోచన, శ్రీ రామచంద్రమూర్తి, ఓం ప్రకాష్ పండిట్, రూప బండారి, జయశ్రీ, పాల్గొన్నారు.

జీఎంకు వినతి

సింగరేణి(కొత్తగూడెం): వేతనాల నుంచి ఐఎన్‌టీయూసీ నాయకులు వారి ప్రమేయం లేకుండా జీతాల నుండి యూనియన్ సభ్యత్వం వసూలు చేయడం సరికాదని, వారి జీతాల నుండి రికవరీ చేసిన అమౌంట్‌ను ఇప్పించాలని జీఎం ఎం.శాలేంరాజుకు కార్మికులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఫోర్జరీ సంతకాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

రీయింబర్స్‌మెంట్ చెల్లింపు

ఇల్లెందు: ఎస్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా దేశంలో ప్రతిష్టాత్మకంగా ఉన్న విద్యాసంస్థల్లో ఐఐటీ, ఐఐఎంల్లో ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగుల పిల్లలు అడ్మిషన్లు పొందినట్లయితే ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ సంస్థ చెల్లిస్తుందని జీఎం కృష్ణయ్య శనివారం తెలిపారు. ఈ రాయితీని వినియోగించుకోవాలని ఈ నెల 31 వరకు అవకాశం ఉందన్నారు.

రగ్గుల పంపిణీ

పాల్వంచ: నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్‌జెకె.అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు రగ్గులు, బ్రెడ్, ఆహార పొట్లాలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు పంపిణీ చేశారు. డాక్టర్ నామా బుచ్చయ్య, రషీద్, భార్గవ్ సాయి, రాఘవ, అక్బర్, రజాక్, అంజద్, ప్రకాష్, ఏజాజ్, ఆసీఫ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ స్వాతి బిందు

జూలూరుపాడు: విద్యార్థులకు నాణ్యత, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ కె.స్వాతిబిందు అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేజీబీవీలోని వంట గది, నిత్యావసరాల స్టాక్ రూమ్, తరగతి గదులు, టాయిలెట్స్‌ను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థినులతో కలిసి తహసీల్దార్ భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గిర్ధావర్ తిరుపతిరావు, టీచర్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి



జాబితా ప్రదర్శిస్తున్న అధికారులు

టేకులపల్లి: మండలంలో పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీఓ జి.రవీంద్రరావు తన కార్యాలయంలో ఎంపీఓ జేఎల్ గాంధీతో కలిసి శనివారం విడుదల చేశారు. అనంతరం మండలంలోని 36 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద స్థానిక సంస్థల పోలింగ్ జాబితాలను ప్రదర్శించారు. జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే వారి దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యదర్శి ఉప్పు దీప్తి, సోముల భానుచందర్, లాలు నాయక్, మాలోత్ అశోక్, మామిడిపల్లి సత్యం, సోమయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న విజయలక్ష్మి

కొత్తగూడెంఅర్బన్/సూపర్‌బజార్(కొత్తగూడెం): ఎంతో శ్రమపడి పెరిగే ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెస్‌చార్జీలు ఇవ్వకపోయినా పౌష్టికాహారం అందజేస్తున్న భోజన కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి మండలం, చింతపల్లి మండలం, సుజాతనగర్ మండలాల నూతన కమిటీ ఎన్నికున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చాలీచాలని జీతాలతో అంతా ధారపోసి పనిచేస్తున్న కార్మికుల శ్రమను ప్రభుత్వాలు దోపిడీ చేస్తున్నాయన్నారు. కోడిగుడ్లను అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేసే విధంగా మధ్యాహ్న భోజన స్కూల్లో కూడా సరఫరా చేయాలని, వంట పాత్రలు లేని స్కూళ్లకు వంట పాత్రలు ఇవ్వాలన్నారు. ప్రభావతి, మంగ, లక్ష్మీనర్సమ్మ, రమ ఉన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

టేకులపల్లి: ఉచిత న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నుంచి 14 వరకు ఇల్లందు కోర్టులో జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై పోగుల సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని, ఇక చాలు ఇంతటితో కలిసుంటాం అని ఒక నిర్ణయానికి వస్తే లోక్ అదాలత్ ద్వారా సమస్యలు సమసిపోతాయన్నారు. కేసుల్లో ఉండి , రాజీ ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలనుకునే వారు ఆధార్ కార్డు తీసుకుని కోర్టులో హాజరుకావాలని కోరారు.

కొనుగోలు కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

సుజాతనగర్: ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ శిరీషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ధాన్యం బస్తా 40 కేజీల 600 గ్రాముల మేర కాంటా పెట్టాల్సి ఉండగా 600 గ్రాముల మేర అదనంగా కాంటా పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి కాత్రాల తిరుపతిరావు, నాయకులు నల్లగోపు పుల్లయ్య, కొండె కృష్ణ, బచ్చలికూర శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

టేకులపల్లి: మండలంలోని పలు పంచాయతీల్లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఎస్సై సందీప్

ఇల్లెందు: ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చట్ట విరుద్ధమని వాటి పాల్పడితే కఠిన చర్యలు అనుభవించాల్సి ఉంటుందని ఎస్సై డి.సందీప్ కుమార్ హెచ్చరించారు. శనివారం 15వ నంబర్ బస్తీ, 14వ వార్డులోని గిరిజన బాలుర కళాశాలల వసతి గృహంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ రాధమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తీ జాన్, కౌన్సిలర్ సందాబింధు, సుదర్శన్‌కోరీ, వార్డెన్ చందూ, భరత్, ఏఎస్ఎం శిరోమణి, సందా ప్రవీణ్, హరీష్‌గౌడ్, సుబ్రమణ్యం, వినోద పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఇల్లెందు: ఇంటర్ విద్యార్థి గొగ్గెల రాజేష్ ఫీజు కట్టలేదని బైక్ లాక్కున్న కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు వారు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో విద్యాలయాలు నెలకొల్పి వారినే అవమానపర్చం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాజేష్, యశ్వంత్, అచ్యుత్, రవి, చందూ, కృష్ణ పాల్గొన్నారు.

గ్రామం నుంచి దేశస్థాయికి ఎదగాలి

సీఎం కప్ పోటీలు ప్రారంభం



పాల్వంచరూరల్: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కొత్వాల, అధికారులు

పాల్వంచరూరల్: గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతిభ చూపించి గ్రామస్థాయి నుంచి దేశస్థాయికి ఆడాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాలశ్రీనివాసరావు అన్నారు. మండల పరిధి కిన్నెరసానిలోని స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో శనివారం సీఎం కప్ క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలాధికారి ఎస్.పరంధామరెడ్డి, తహసీల్దార్ వివేక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బి.నారాయణ, ఎంఈఓ శ్రీరాంమూర్తి, ఏపీఓ రంగా, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కె.వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఎం.మహేష్, పైడిపల్లి మహేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పేరిట క్రీడా పోటీలను నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి త్రినాథ్ బాబు అన్నారు. గ్రామస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. 10, 11, 12 తేదీల్లో మండల స్థాయి పోటీలను నిర్వహిస్తామన్నారు. సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, ఎంపీడీఓ బి.భారతి, నాయకులు చింతల పూడి రాజశేఖర్, ఎస్సై ఎం.రమాదేవి ఉన్నారు.

జూలూరుపాడు: సీఎం కప్ క్రీడా పోటీలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను జూలూరుపాడు హైస్కూల్‌లో ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఎంపీఓ తులసిరామ్, జూలూరుపాడు హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉన్నారు.

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాలలో శనివారం యువతకు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల వారీగా ఎంపికైన జట్లకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.



సుజాతనగర్‌లో..



జూలూరుపాడులో..



ఇల్లెందురూరల్: జగదాంబగుంపులో..

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎస్. దుర్గాంప్రసాద్ -9000327175 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎస్. శేషయ్య - 99121 99148